చేరికల జోరుతో ప్రతిపక్షాల బెంబేలు

పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి, నవంబర్ 3 : బీఆర్ఎస్ పార్టీలో చేరికలతో ప్రతిపక్షాలు బెంబేలెత్తుతున్నాయని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎస్.భాస్కర్ ఆధ్వర్యంలో పరిగి మండలం సయ్యద్‌మల్కాపూర్‌కు చెందిన వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరుసగా మూడోసారి రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రానున్నదని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో పరిగిలో మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అరవిందరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, సీనియర్ నాయకుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు పాండు, మాజీ సర్పంచ్ వెంకటయ్య, ఉపసర్పంచ్ చంద్రయ్య, వెంకటయ్య, వెంకటేశ్, శ్రీనివాస్, వార్డు సభ్యులు ప్రశాంత్, నర్సింహులు, నరేశ్, శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చంద్యానాయక్ తండాలో..

దోమ మండలం చంద్యానాయక్‌తండాకు చెందిన 10 మంది కాంగ్రెస్ కార్యకర్తలు జడ్పీటీసీ కొప్పుల నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో సురేశ్, రమేశ్, మోహన్, లక్ష్మణ్, మాన్య, శ్రీను, సంతోశ తదితరులు ఉన్నారు.

రోహిత్‌రెడ్డిని గెలిపించుకుంటాం

ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన యువకులు

తాండూరు రూరల్, నవంబరు 3 : బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి సమక్షంలో అల్లాపూర్ గ్రామానికి చెందిన యువకులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పలువురు యువకులు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో రోహిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతోనే మరోసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయమని తెలిపారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

బీఆర్ఎస్‌లో చేరిన నాయకులతో ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

మర్పల్లి, నవంబర్ 3 : కార్యకర్తలందరూ సైనికుల్లా పని చేసి కారు గుర్తుకు ఓటు వేయించి భారీ మెజారిటీతో గెలిపించాలని వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ కోరారు. మండల పరిధిలోని సిరిపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు 20 మంది శుక్రవారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బట్టు రమేశ్, పీఏసీఎస్ డైరెక్టర్ కృష్ణారెడ్డి, ఎం.రమేశ్, వార్డు సభ్యులు కృష్ణ, జైహింద్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

ప్రతి పక్షాలను నమ్మి మోసపోకండి

విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

మంత్రి సబితాఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన పడమటి తండా, హర్షగూడ తండాకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

కందుకూరు, నవంబర్ 3 : తొమ్మిదిన్నరేండ్ల కాలంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి దేశంలో ఎక్కడా లేదని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని గూడూరు గ్రామానికి చెందిన అనేక మంది కాంగ్రెస్, బీజేపీల నాయకులు, కార్యకర్తలు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో మాత్రమే గ్రామాల్లో కనిపించే నాయకుల మాయమాటలను నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రజల కష్టాలు తెలిసిన సీఎం కేసీఆర్ తొమ్మిదిన్నరేండ్ల కాలంలో ప్రజా సంక్షేమ పథకాలను అందించి ఇంటింటికీ చేకూర్చారని తెలిపా రు. మంత్రిగా ఎంతో అభివృద్ధి చేశానని, మరో సారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి. సర్పంచ్ శ్రీలతాశ్రీహరి, మాజీ స ర్పంచ్ జంగయ్య. మాజీ డైరెక్టర్ పారిజాతం, శ్రీహరిముదిరాజ్, మహేందర్‌రెడ్డి. శ్రీకాంత్‌రెడ్డి, పాండు, సత్తయ్య. నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రోజురోజుకూ పెరుగుతున్న మద్దతు

మహేశ్వరం : సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపిస్తాయని, రోజురోజుకూ బీఆర్ఎస్‌కు మద్దతు పెరుగుతుందని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మహేశ్వరం మండల పరిధిలోని పడమటి తండా, హర్షగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీలకు చెందిన 150 మంది నాయకులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఆవిర్భవించిందన్నారు. కార్యక్రమంలో పడమటి తండా సర్పంచ్ అనితా రవినాయక్, హర్షగూడ ఎంపీటీసీ విజయ్‌కుమార్, ఉపసర్పంచ్ రవీనాయక్, నాయకులు లింగయ్యనాయక్, రాములు నాయక్ వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

గులాబీ గుబాళింపు

- ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో బీఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న వలసలు
- సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్, బీజేపీలను వీడి బీఆర్ఎస్‌లోకి..
- ఎన్నికల సమరంలో గులాబీ పార్టీ దూకుడు
- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి సబితారెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, కొప్పుల మహేశ్‌రెడ్డి, పైలెట్ రోహిత్‌రెడ్డి, మెతుకు ఆనంద్

బీఆర్ఎస్‌ను భారీ మెజారిటీతో గెలిపించండి

చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి



ఎంపీ రంజిత్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన గూడూరుకు చెందిన నాయకులు

కోట్‌పల్లి, నవంబర్ 03 : త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో వికారాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి కోరారు. మండల పరిధిలోని కొత్తపల్లి, జిన్నారం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కొంత మంది నాయకులు కాంగ్రెస్‌ను వీడి ఎంపీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల మాయమాటలను నమ్మి మోసపోవద్దని సూచించారు. వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ విజయం ఖాయమన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి మరోసారి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు మల్లయ్య, వెంకటేశ్ యాదవ్, పార్టీ అధ్యక్షుడు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి రాజీనామా..

వికారాబాద్ : కాంగ్రెస్ పార్టీ యువజన జిల్లా ప్రధాన కార్యదర్శి పి.కృష్ణారెడ్డి పార్టీకి రాజీనామా చేసి వికారాబాద్ ఎన్నికల ఇన్‌చార్జి, చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడి సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ కోట్‌పల్లి మండలం ఎన్కెపల్లికి రావడంతో సోషల్ మీడియా కన్వీనర్ పి.ప్రభాకర్ రెడ్డి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎంపీ సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకున్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకుడు దశరథ్ గౌడ్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు సత్యం పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన పలు పార్టీల నాయకులు

ఇబ్రహీంపట్నం/ఇబ్రహీంపట్నంరూరల్, నవంబర్ 3 : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందడానికి బీఆర్ఎస్‌కు మరోసారి పట్టం కట్టాలని.. అవకాశవాదుల జిమ్మిక్కులను నమ్మవద్దని ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నంలోని పార్టీ కార్యాలయంలో వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు, కార్యకర్తలకు ఆయన గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంచాల మండలంలోని ఆగాపల్లి నుంచి 40 మంది, ఎల్లమ్మతండాలో సీపీఎం, కాంగ్రెస్ పార్టీల నుంచి 100మందితో పాటు పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలో సుమారు 50మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర నాయకుడు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో గత కాంగ్రెస్ పాలకుల హయాంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో యాచారం జడ్పీటీసీ జంగమ్మ, మంచాల ఎంపీపీ నర్మద, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, చీరాల రమేశ్, ప్రధాన కార్యదర్శులు బహదూర్, పాశ్చా బాషాతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.